# యేసుక్రీస్తు లో విజయం



రచయితః వాట్సన్ గుడ్‌మేన్

ఉచితముః అమ్మకమునకు కాదు

# యేసుక్రీస్తు లో విజయం

దేవుని వాక్యములో సాతాను ‘‘ఈ లోక దేవత’’ అని వివరించబడినది. దేవునికి ఆయన సృజించిన మనుష్యునికి ప్రబల విరోధి సాతాను. మనము ఆశలేని పోరాటములో వున్నాము. ఆ పోరాటము క్రీస్తుకు సాతానుకు మధ్య భగ్గున రేగినది. మనము యుగ యుగములు ఎవరి వైపు పరిచర్య చేస్తామో నిర్ణయించుకొనవలెను. క్రీస్తు సర్వసృష్టికర్త. ఇమ్మానుయేలు (దేవుడు మనకుతోడై యున్నాడు). లేక, దేవునికి వ్యతిరేకముగా ఎదురు తిరిగిన వారికి సృష్టికర్త అయిన సాతానా! క్రీస్తు మరణము మరియు పునరుత్థానము ద్వారా ఆయన యందు యదార్థముగా విశ్వసించువారికి జయము సిద్ధపర్చెను.

సాతాను అనేకమైన తంత్రముల ద్వారా ప్రజలను మోసము చేయును. ఆరాధన ఆఖరు తీర్పు. మన సృష్టికర్త. క్రీస్తుయేసు ఆరాధనలకు యోగ్యుడు. ఆరాధనలో ఆయన్ని కనుగొంటాము. ప్రపంచవ్యాప్తిగా సాతాను ప్రజలను స్వాధీనము చేసుకొను చివరి ప్రయత్నములో వుండేవి. (1) దేవునిలో నుండి స్వాతంత్రత (2) దయ్యములకు విధేయత (3) మనుష్యుని పాపములను పూజించుట (4) తమ సొంత ఆకారములను పూజించుట, విగ్రహములను పూజించుట (5) క్రయ విక్రయముల ముద్ర దేహముపై కలిగి వుండుట. వీటన్నింటి విషయములో జాగ్రత్త కలిగి వుండవలెను.

All scriptures are taken from the Telugu Bible with permission from the Bible Society of India.

### దేవుడు విరోధిని సృజించలేదు

దేవుడు లూసిఫర్‌ను పరలోకము అత్యున్నత స్థానములో వుంచటానికి సృజించాడు. ప్రభువైన యెహోవా సెలవిచ్చునదేమనగా - పూర్ణజ్ఞానము సంపూర్ణ సౌందర్యమునుగల కటతమునకు మాదిరిని దేవుని తోటయగు ఏదేనులో నీవుంటివి, మాణిక్యము గోమేధికము సూర్యకాంతమణి రక్తవర్ణపురాయి సులిమాని రాయి మరకతము నీలము పద్మరాగము మాణిక్యము అను అమూల్య రత్నములతోను బంగారముతోను నీవు అలంకరింపబడి యున్నావు. నీవు నియమింపబడిన దినమున పిల్లనగ్రోవులు వాయించువారును నీకు సిద్ధమైరి.

### *అతడు దేవుని సింహాస నానికి దగ్గరగావుండే వాడు*

అభిషేకము నొందిన కెరూబువై యొక ఆశ్రయముగా నీవుంటివి, అందుకే నేను నిన్ను నియమించితిని. దేవునికి ప్రతిష్ఠింపబడిన పర్వతము మీద నీవుంటివి, కాలుచున్న రాళ్ళ మధ్యను నీవు సంచరించుచుంటివి.

### *పరిపూర్ణుడుగానే సృజించబడినాడు.*

నీవు నియమింపబడిన దినము మొదలుకొని పాపము నీయందు కనబడువరకు ప్రవర్తన విషయములో నీవు యథార్థవంతుడవుగా ఉంటివి.

### *దేవుడు పాపాన్ని త్రోసివేసాడు*

అయితే, నీకు కలిగిన విస్తారమైన వర్తకముచేత లోలోపల నీవు అన్యాయము పెంచుకొని పాపము చేయుచు వచ్చితివి గనుక దేవుని పర్వతము మీద నీవుండకుండ నేను నిన్ను అపవిత్రపరచితిని ఆశ్రయముగా ఉన్న కెరూబూ, కాలుచున్న రాళ్ళ మధ్యను నీవికను సంచరింపవు, నిన్ను నాశనము చేసితిని.

—యెహెజ్కేలు 28:12b-16

# లూసిఫర్ పాపము చేసేటట్లు ఏది ప్రేరేపించింది

నాశనమునకు ముందు గర్వము నడచును. పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడచును. —సామెతలు 16:18

నీ సౌందర్యము చూచుకొని నీవు గర్వించినవాడవై, నీ తేజస్సు చూచుకొని నీ జ్ఞానమును చెరుపుకొంటివి, కావున నేను నిన్ను నేలను పడవేసెదను, రాజులు చూచుచుండగా నిన్ను హేళన కప్పగించెదను. —యెహెజ్కేలు 28:17

### తిరుగుబాటుదారినిగతి

నీవు అన్యాయముగా వర్తకము జరిగించి కలుగజేసికొనిన విస్తార దోషములచేత నీవు నీ పరిశుద్ధ స్థలములను చెరుపుకొంటివి. గనుక నీలో నుండి నేను అగ్ని పుట్టించెదను, అది నిన్ను కాల్చివేయును, జనులందరు చూచుచుండగా దేశము మీద నిన్ను బూడిదగా చేసెదను. జనులలో నిన్ను ఎరిగిన వారందరును నిన్ను గుర్చి ఆశ్చర్యపడుదురు. నీవు బొత్తిగా నాశనమై భీతికి కారణముగా ఉందువు. —యెహెజ్కేలు 28:18,19

### ఏ సృష్టి అయిన సృష్టి కర్తకు లోబడవలసిందే

సంతోషముతో యెహోవాను సేవించుడి. ఉత్సాహ గానము చేయుచు ఆయన సన్నిధికి రండి. యెహోవాయే దేవుడని తెలిసికొనుడి. ఆయనే మనలను పుట్టించెను, మనము ఆయన వారము మనము ఆయన ప్రజలము ఆయన మేపు గొఱ్ఱెలము. —కీర్తనలు 100:2,3

***దేవుని చిత్తానికి వ్యతిరేకముగా అతని చిత్తం***

తేజో నక్షత్రమా, వేకువ చుక్కా, నీవెట్లు ఆకాశమునుండి పడితివి? జనములను పడగొట్టిన నీవు నేల మట్టము వరకు ఎట్లు నరకబడితివి? నేను ఆకాశమునకెక్కి పోయెదను. దేవుడు నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును. ఉత్తర దిక్కున నున్న సభాపర్వతము మీద కూర్చుందును మేఘమండలము మీద కెక్కుదును. మహోన్నతునితో నన్ను సమానునిగా చేసికొందును అని నీవు మనస్సులో అనుకొంటివి గదా?

***భూమి మీద నాశనమును జరిపించుటం***

నీవు పాతాళమునకు నరకములో ఒక మూలకు త్రోయబడితివే, నిన్ను చూచువారు నిన్ను నిదానించి చూచుచు ఇట్లు తలపోయుదురు భూమిని కంపింపజేసి రాజ్యములను వణకించినవాడు ఇతడేనా? లోకమును అడవిగా చేసి దాని పట్టణములను పాడుచేసినవాడు అతడేనా? తాను చెరపట్టిన వారిని తమ నివాస స్థలమునకు పోనియ్యనివాడు ఇతడేనా?

***వాడు దేవుని దృష్టికి దుర్మార్గుడు***

జనముల రాజులందరు ఘనత వహించినవారై తమ తమ నగరులయందు నిద్రించుచున్నారు. నీవు సమాధి పొందక పారవేయబడిన కొమ్మవలెనున్నావు. ఖడ్గముచేత పొడువబడి చచ్చినవారి శవములతో కప్పబడిన వాడవైతివి.

—యెషయా 14:12-19

# 4 దేవునినుంచి స్వతంత్ర్యముగా వుండటం మరణానికి కారణము

### లూసిఫర్‌లో మొదట

సాతాను మెరుపువలె ఆకాశమునుండి పడుట చూచితిని. - లూకా 10:18

### *సాతానును వెంబడించే దూతలలో*

దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచి పెట్టక, పాతాళలోకమందలి కటిక చీకటిగల బిలములలోనికి త్రోసి, తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను. —2 పేతురు 2:4

### *సాతాను మోసపర్చగలిగే ప్రజలతో*

అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షావిధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై యుండకూడదు. —1 తిమోతికి 3:6

తామే భ్రష్టత్వమునకు దాసులైయుండియు, అట్టి వారికి స్వాతంత్ర్యము ఇత్తుమని చెప్పుదురు. ఒకడు దేని వలన జయింపబడునో దానికి దాసుడగును గదా! -2 పేతురు 2:19

అబద్ధపు క్రీస్తులును అబద్ధపు ప్రవక్తలును వచ్చి, సాధ్యమైతే, ఏర్పరచబడిన వారిని సహితము మోసపరచుటకై గొప్ప సూచక క్రియలను మహాత్కార్యములను కనబరచెదను. —మత్తయి 24:24

### *పరలోకములో ఒక చిత్తము మాత్రమే జరగాలి అదే దేవుని పరిపూర్ణచిత్తం*

మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమునై, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి. —రోమా 12:2

దాసుల గృహమైన ఐగుప్తదేశములో నుండి నిన్ను రప్పించిన నీ దేవుడనైన యెహోవాను నేనే - నేను తప్ప వేరొక దేవుడు నీకుండకూడదు.

—ద్వితీయోపదేశ కాండము 5:6,7

యెహోవా నామమునకు తగిన మహిమను ఆయనకు చెల్లించుడి. నైవేద్యములు చేతపుచ్చుకొని ఆయన సన్నిధిని చేరుడి పరిశుద్ధాలంకారములగు ఆభరణములను ధరించుకొని ఆయన యెదుట సాగిలపడుడి.

—1 దినవృత్తాంతములు 16:29

ఆకాశమును భూమిని సముద్రమును జలధారలను కలుగజేసిన వానికి నమస్కారము చేయుడి.

—ప్రకటన 14:7b

యేసువానితో సాతాను పొమ్ము ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను.

—మత్తయి 4:10

అందుకు నేను అతనికి నమస్కారము చేయుటకై అతని పాదముల యెదుట సాగిలపడగా అతడు వద్దు సుమీ. నేను నీతోను, యేసును గూర్చిన సాక్ష్యము చెప్పు నీ సహోదరులతోను సహదాసుడను. దేవునికే నమస్కారము చేయుము. యేసును గూర్చిన సాక్ష్యము ప్రవచనసారమని నాతో చెప్పెను.

—ప్రకటన 19:10a

రండి నమస్కారముచేసి సాగిలపడుదము. మనలను సృజించిన యెహోవా సన్నిధిని మోకరించుదము.

—కీర్తనలు 95:7

## మోసపర్చబడినవారే తిరగబడిన వాడిని ఆరాధిస్తారు

భూ జనులందరు మృగము వెంటవెళ్ళుచు ఆశ్చర్యపడుచుండిరి. ఆ మృగమునకు అధికారమిచ్చినందున వారు ఘటసర్పమునకు నమస్కారము చేసిరి.

—13:3b,4a

# దేవుని విరోధులను ఆరాధించవద్దు

## సాతాను, దయ్యములు ఆరాధనకై వేడుకొనుట

మరల అపవాది మిగుల ఎత్తయిన యొక కొండ మీదికి ఆయనను తోడుకొనిపోయి, యీ లోకరాజ్యములన్నిటిని, వాటి మహిమను ఆయనకు చూపి, నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసిన యెడల వీటినన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పగా.

-మత్తయి 4:8,9

ఈ దెబ్బలచేత చావక మిగిలిన జనులు, దయ్యములను, చూడను విననను నడువను శక్తి లేనివై, బంగారు వెండి కంచురాయి కర్రలతో చేయబడిన తమ హస్తకృతములైన విగ్రహములను పూజింపకుండ విడిచిపెట్టునట్లు మారు మనస్సు పొందలేదు. -ప్రకటన 9:20

## విగ్రహములను పూజించువారిని దేవుడు నాశనము చేయును:-

క్రూరమృగము యొక్క ముద్రగలవారికిని దాని ప్రతిమకు నమస్కారము చేయువారికిని బాధాకరమైన చెడ్డపుండు పుట్టెను.

వారిలో ప్రతివాడు తన క్రియలచొప్పున తీర్పుపొందెను. మరణమును మృతుల లోకమును అగ్ని గుండములో పడవేయబడెను; ఈ అగ్నిగుండము రెండవ మరణము.

—(ప్రకటన 16:2b; 20:13b, 14)

యెహోవాను నేనే, ఇదే నా నామము మరి ఎవరికిని నా మహిమను నేనిచ్చువాడను కాను, నాకు రావలసిన స్తోత్రమును విగ్రహములకు చెందనియ్యను. —(యెషయా 42:8)

### *యెహోవాదూతలు, సాతాను దూతలకంటే బలవంతులు యెహోవాదూతలారా*

ఆయన ఆజ్ఞకు లోబడి ఆయన వాక్యము నెరవేర్చు బలశూరులారా, ఆయనను సన్నుతించుడి. —కీర్తనలు 103:20

అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. మిఖాయేలును అతని దూతలును ఆ ఘటసర్పముతో యుద్ధము చేయవలెనని యుండగా ఆ ఘట సర్పమును దాని దూతలును యుద్ధము చేసిరిగాని గెలువలేకపోయిరి.
— ప్రకటన 12:7,8a

### *దేవుని పరిశుద్ధ దూతలు దేవుని ప్రజలను కాపాడి, పరిచర్య చేస్తారు*

వీరందరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవు వారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా?
— హెబ్రీయులకు 1:14

నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు, ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును నీ పాదములకు రాయి తగులకుండ వారు నిన్ను తమ చేతులమీద ఎత్తి పట్టుకొందురు. —కీర్తనలు 91:11,12

### *నరకానికి తీసుకుని వెళ్ళటానికి తీర్మానము చేసుకున్నాయి*

తనకంటె చెడ్డవైన మరియేడు (అపవిత్ర) ఆత్మలను వెంటబెట్టుకొని వచ్చును; అవి అందులో ప్రవేశించి అక్కడనే కాపురముండును.
—లూకా 11:26b

అయితే కడసరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాసభ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. —1 తిమోతికి 4:1

# 8 ఎవరిని దేనిని సాతాను ప్రత్యేకముగా అసహ్యించుకుంటాడు

### దేవుని స్వరూపమందు సృజించబడిన మనుష్యులను

వాడు వచ్చుచుండగా ఆ దయ్యము వానిని పడద్రోసి, విలవిలలాడించెను. యేసు ఆ అపవిత్రాత్మను గద్దించి బాలుని స్వస్థపరచి వాని తండ్రికప్పగించెను. —లూకా 9:42

### దేవునికి ఆశీర్వాదకరమైన కుటుంబాలను

నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు.
—ఆదికాండము 12:12

నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను, భూమియొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడునని.
—ఆదికాండము 12:3

క్రీస్తును ఆయనలో వున్న వ్యక్తిత్వాన్ని, పవిత్ర రక్తంలో వున్న రక్షణ అజ్ఞానులు తన్ను అపహసించిరని హేరోదు గ్రహించి బహు ఆగ్రహము తెచ్చుకొని, తాను జ్ఞానులవలన వివరముగా తెలిసికొనిన కాలమును బట్టి, బెత్లెహేములోను దాని సకల ప్రాంతములలోను, రెండు సంవత్సరములు మొదలుకొని తక్కువ వయస్సుగల మగ పిల్లలనందరిని వధించెను.
—మత్తయి 2:16

### దేవుని వాక్యాన్ని సాతాను విరుద్ధముగా చెప్పుతాడు

ఈ తోట చెట్లలో దేని ఫలములనైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? 'అందుకు సర్పము మీరు చావనే చావరు' అని స్త్రీతో చెప్పెను. —ఆదికాండము 3:1b,4

### ఆత్మద్వారా జన్మించిన విశ్వాసులు

మీ విరోధియైన అపవాది గర్జించు సింహము వలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు. —1 పేతురు 5:8b

## యజమానత్వాన్ని అనుకరించె గుర్తు కలిగివుండటం

ఇక మీదట శాపగ్రస్తమైనదేదియు దానిలో ఉండదు, దేవుని యొక్కయు గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహాసనము దానిలో ఉండును. ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖదర్శనము చేయుచుందురు. ఆయన నామము వారి నొసళ్ళయందుండును.

-ప్రకటన 22:3,4

క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి భిన్నమైన సువార్త తట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్తకాదుగాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు.

-గలతీయులకు 1:6,7

ఏలయనగా అట్టివారు క్రీస్తుయొక్క అపొస్తలుల వేషము ధరించుకొనువారై యుండి, దొంగ అపోస్తలులును మోసగాండ్రగుపని. వారునై యున్నారు ఇది ఆశ్చర్యము కాదు, సాతాను తానే వెలుగుదూత వేషము ధరించుకొనుచున్నాడు.

-2 కొరింథీ 11:13,14

## *యెహోవా, మా దేవా, నీవుగాక వేరు ప్రభువులు మమ్మునేసిరి*

*దేవుని అద్భుత కార్యములతో అబద్ధపు అశ్చర్య కార్యములు ప్రతికల్పన క్రీస్తుని యాదార్థముగా ఆరాధించు వారిని తనరాజ్యములో చేర్పుకొనులాగున, సాతాడుని, తన దేవతలను ఆరాధించు వారిని తన రాజ్యములో చేల్పుకొనును.* -యెషయా 26:13a

చిన్న పిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండా జాగ్రత్తగా ఉండుడి. -1 యోహాను 5:21

నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు. పైన ఆకాశమందేగాని క్రింది భూమియందే గాని భూమి క్రింద నీళ్ళయందే గాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను, నీవు చేసికొనకూడదు, వాటికి సాగిలపడ కూడదు. వాటిని పూజింపకూడదు. ఏలయనగా నీ దేవుడనైన యెహోవానగు నేను రోషముగల దేవుడను. -నిర్గమ కాండము 20:3-5a

## ఇతర దేవతలు దేవునికి అసహ్యకరమైనవి. మానవబలి నిషేధించబడినది:-

మీరు స్వాధీనపరచుకొనబోవు జనములు గొప్ప పర్వతముల మీదనేమి మెట్టల మీదనేమి పచ్చని చెట్లన్నిటి క్రిందనేమి, యెక్కడెక్కడనైతే తమ దేవతలను పూజించెనో ఆ స్థలములన్నిటిని మీరు బొత్తిగా పాడుచేయవలెను. వారి దేవతలను ఆశ్రయింపగోరి తమ దేవతలకు వారు చేసినట్లు నీవు నీ దేవుడైన యెహోవాను గూర్చి చేయవలదు, ఏలయనగా యెహోవా ద్వేషించు ప్రతిహేయక్రియను వారు తమ దేవతలకు చేసిరి. వారు తమ దేవతల పేరట తమ కుమారులను తమ కుమార్తెలను అగ్నిహోత్రములో కాల్చివేయుదురు గదా!

- ద్వితీయోపదేశ కాండము 12:2,30a,31

నా పాపపరిహారమునకై నా గర్భఫలమును నేనిత్తునా? - మీకా 6:7b

యేసుక్రీస్తు రక్తము పాపములను కడిగివేయును.

### విగ్రహారాధనలోని మూర్ఖత్వం

అట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి. యుగముల వరకు ఆయన స్తోత్రార్హుడై యున్నాడు, ఆమేన్. —రోమా 1:25

మా దేవుడు ఆకాశమందున్నాడు తనకిచ్ఛ వచ్చినట్లుగా సమస్తమును ఆయన చేయుచున్నాడు, వారి విగ్రహములు వెండి బంగారువి అవి మనుష్యుల చేతి పనులు, వాటికి నోరుండియు పలుకవు, కన్నులుండియు చూడవు, చెవులుండియు వినవు, ముక్కులుండియు వాసన చూడవు చేతులుండియు ముట్టుకొనవు, పాదములుండియు నడువవు, గొంతుకతో మాటలాడవు. వాటిని చేయువారును వాటియందు నమ్మికయుంచు వారందరును వాటివంటివారై యున్నారు. —కీర్తనలు 115:3-8

### విగ్రహారాధన దయ్యముల ఆరాధన

విగ్రహారాధనకు దూరముగా పారిపోండి. లేదుగాని, అన్యజనులర్పించు బలులు దేవునికి కాదు దయ్యములకే అర్పించుచున్నారని చెప్పుచున్నాను.

— 1 కొరింథీయులకు 10:14b, 20

### విగ్రహారాధనకు, విగ్రహారాధికుల కొరకు శిక్ష

విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందురు. ఇది రెండవ మరణము.

—ప్రకటన 21:8b

# విగ్రహారాధన దేవునికి అసహ్యమైనవి

*విగ్రహారాధన చేసే దేశములను దేవుడు నశింపచేసెను.*

*మీ గృహములో విగ్రహాలు వుంచుకోగూడదు!*

నీవు వారిని నశింపజేయు వరకు ఏ మనుష్యుడును నీ యెదుట నిలువలేక పోవును. వారి దేవతల ప్రతిమలను మీరు అగ్నిచేత కాల్చివేయవలెను; వాటి మీదనున్న వెండి బంగారములను అపేక్షింపకూడదు. నీవు దాని వలన చిక్కుబడుదునేమో గనుక దానిని తీసికొని కూడదు. ఏలయనగా అది నీ దేవుడైన యెహోవాకు హేయము. దాని వలె నీవు శాపగ్రస్తుడవు కాకుండునట్లు నీవు హేయమైన దాని నీ యింటికి తేకూడదు.

- ద్వితీయోపదేశ కాండము 7:24b-26a

దేవుని ఏర్పర్చుకొన్న *రాజ్యములోనే క్రీస్తు పరిచర్య సమయములో ఎందుకు సాతాను స్వాధీనములో వుండిరి? వారి పూర్వీకులు దయ్యములను ఆరాధించారు. వారి విగ్రహములకు పూజ చేసిరి అవి వారికి ఉరి అయెను!*

మరియు వారు తమ కుమారులను తమ కుమార్తెలను దయ్యములకు బలిగా అర్పించిరి. కావున యెహోవా కోపము ఆయన ప్రజల మీద రగులుకొనెను. ఆయన తన స్వాస్థ్యమందు అసహ్యపడెను.

- కీర్తనలు 106:36, 37, 40

ఏలయనగా నీ దేవుడనైన యెహోవానగు నేను రోషముగల దేవుడను, నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పించుచు. - నిర్గమ కాండము 20:5

శకునము చెప్పుదానిని బ్రదుకనియ్యకూడదు.

- నిర్గమకాండము 22:18

కర్ణపిశాచిగల వారి దగ్గరకు పోకూడదు, సోదెగాండ్రను వెదకి వారి వలన అపవిత్రత కలుగజేసికొన కూడదు.

- లేవీయకాండము 19:31a

నీ చేతి పనికి నీవు మ్రొక్క కుండునట్లు చెక్కిన విగ్రహములును దేవతా స్తంభములును నీమధ్య ఉండకుండా నాశనము చేతును.

- మీకా 5:12

తిరుగుబాటు చేయుట సోదె చెప్పుటయను పాపముతో సమానము, మూర్ఖతను అగపరచుట మాయా విగ్రహము గృహదేవతలను పూజించుటతో సమానము. యెహోవా ఆజ్ఞను నీవు విసర్జించితివి గనుక నీవు రాజుగా ఉండకుండ ఆయన నిన్ను విసర్జించెననగా.

- 1 సమూయేలు 15:23

ని దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశమున నీవు ప్రవేశించిన తరువాత ఆ జనముల హేయకృత్యములను నీవు చేయ నేర్చుకొనకూడదు. తన కుమారునైనను తన కుమార్తెనైనను అగ్నిగుండము దాటించు వానినైనను, శకునము చెప్పు సోదెగానినైనను, మేఘ శకునములను గాని సర్పశకునములను గాని చెప్పువానినైనను, చిల్లంగివానినైనను, మాంత్రికునినైనను, దయ్యములయొద్ద విచారణ చేయువానినైనను మీ మధ్య ఉండనియ్యకూడదు. వీటిని చేయు ప్రతివాడును యెహోవాకు హేయుడు. ఆ హేయములైన వాటినిబట్టి నీ దేవుడైన యెహోవా నీయెదుట నుండి ఆ జనములను వెళ్ళగొట్టుచున్నాడు.

- ద్వితీయోపదేశ కాండము 18:9-12

# 14 దయ్యముల సహాయముతో భవిష్యవాణి చెయ్యటం

### *పంచాగమును, జోతిష్యము, శరీరములను గాయపర్చుట దేవుడు తృణీకరించెను*

రక్తము కూడినదేదియు తినకూడదు, శకునములు చూడకూడదు, మంత్రయోగములు చేయకూడదు. చచ్చినవారి కొరకు మీ దేహమును చీరుకొనకూడదు, పచ్చబొట్లు మీ దేహమునకు పొడుచుకొనకూడదు; నేను మీ దేవుడనైన యెహోవాను.

-లేవీయకాండము 19:26, 28

కాబట్టి మీ ప్రవక్తలేమి సోదెగాండ్రేమి కలలు కనువారేమి కాలజ్ఞానులేమి మంత్రజ్ఞులేమి మీరు బబులోను రాజునకు దాసులు కాకుందురని మీతో పలుకునపుడు మీరు వారిని లక్ష్యపెట్టకుండి.

- యిర్మీయా 27:9

చిల్లంగి వాండ్రమీదను వ్యభిచారుల మీదను అప్రమాణికుల మీదను, నాకు భయపడక వారి కూలి విషయములో కూలివారిని విధవరాండ్రను తండ్రిలేని వారిని బాధపెట్టి పరదేశులకు అన్యాయము చేయువారి మీదను దృఢముగా సాక్ష్యము పలుకుదునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.

- మలాకీ 3:5

గృహ దేవతలు వ్యర్థమైన మాటలు పలికిరి. సోదెగాండ్రకు నిరర్థకమైన దర్శనములు కలిగినవి. మోసముతో కలలకు భావము చెప్పిరి, మాయగల భావములు చెప్పి ఓదార్చిరి. కాబట్టి గొఱ్ఱెల మంద తిరుగులాడునట్లు జనులు తిరుగులాడిరి, కాపరి లేక బాధ నొందిరి.

- జెకర్యా 10:2

### *మంచి కాపరి మీద విశ్వాసముంచండి*

మీ హృదయమును కలవరపడనియ్యకుడి, దేవుని యందు విశ్వాసముంచుచున్నారు. నాయందును విశ్వాసముంచుడి. -యోహాను 14:1

### *వాడికైన పవిత్రతత్మాలను మునగడము*

వారు మిమ్మును చూచి కర్ణ పిశాచిగలవారి యొద్దకును కిచకిచలాడి గొణుగు మంత్రజ్ఞుల యొద్దకును వెళ్ళి విచారించుడని చెప్పునప్పుడు జనులు తమ దేవునియొద్దనే విచారింపవద్దా?

-యెషయా 8:19ఎ

### *శరీరావయవములను సిహ్నాలను ఉపయోగించుటు*

బాటలు చీలుచోట రెండు మార్గములు చీలు స్థలమున శకునము తెలిసికొనుటకు బబులోను రాజు నిరుచుచున్నాడు, అతడు బాణములను ఇటు అటు ఆడించుచు, విగ్రహముల చేత విచారణ చేయుచు, కార్యమును బట్టి శకునము చూచుచున్నాడు. -యెహెజ్కేలు 21:21

### *దండములద్వారా విగ్రహారాధన*

నా జనులు తాము పెట్టుకొనిన కఱ్ఱయొద్ద విచారణ చేయుదురు, తమ చేతికఱ్ఱ వారికి సంగతి తెలియజేయును, వ్యభిచార మనస్సు వారిని త్రోవ తప్పించగా వారు తమ దేవుని విసర్జించి వ్యభిచరింతురు. - హోషేయ 4:12

### *విగ్రహారాధనకు కలిగే శిక్ష*

ఈ ప్రకారము యెహోవా ఆజ్ఞ గైకొనక ఆయన దృష్టి యెదుట ద్రోహము చేసినందునకును, యెహోవా యొద్ద విచారణ చేయక కర్ణపిశాచముల యొద్ద విచారణచేయు దానిని వెదకినందుకును సౌలు హతమాయెను. అందు నిమిత్తము యెహోవా అతనికి మరణ శిక్ష విధించెను. -1 దిన వృత్తాంతము 10:13, 14ఎ

అప్పుడు దీర్ఘదర్శులు సిగ్గునొందుదురు, సోదెగాండ్రు తెల్లబోవుదురు. దేవుడు తమకు ప్రత్యుత్తరమియ్యకుండుట చూచి నోరు మూసికొందురు. -మీకా 3:7

అన్యజనులు జ్యోతిష్యమును నమ్ముతారు, నక్షత్ర బలములను చూసెదరు. యెహోవా సెలవిచ్చుచున్నదేమనగా - అన్య జనముల ఆచారముల నభ్యసింపకుడి, ఆకాశమందు అగుపడు చిహ్నములకు జనములు భయపడును, అయితే మీరు వాటికి భయపడకుడి.

- యిర్మీయా 10:2

నా కన్నుల యెదుట నేను ఏ దుష్కార్యమును ఉంచుకొనను. - కీర్తనలు 101:3

అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు సున్నము కొట్టిన సమాధులను పోలియున్నారు. అవి వెలుపల శృంగారముగా అగుపడును. గాని లోపల చచ్చినవారి యెముకలతోను సమస్త కల్మషముతోను నిండియున్నవి. అలాగే మీరు వెలుపల మనుష్యులకు నీతిమంతులుగా నగుపడుచున్నారు గాని, లోపల వేషధారణతోను అక్రమముతోను నిండియున్నారు.

-మత్తయి 23:27, 28

ఆత్మహత్య, సాతాను దగ్గరనుండి వచ్చు ఆలోచన, సాతాను దగ్గర నుండి వచ్చు అబద్ధములు నమ్మరాదు:-

***నరహత్య చేయకూడదు.***

- నిర్గమకాండము 20:13

క్రీస్తు మాత్రమే దోషముల నుండి వేరుపర్చును:

యెహోవాయే నా బలము నా గానము ఆయన నాకు రక్షణము ఆయెను. ఆయన నా దేవుడే ఆయనను వర్ణించెదను. ఆయన నా పితరుల దేవుడు ఆయన మహిమ నుతించెదను.

- నిర్గమ కాండము 15:2

### అబద్ధ ప్రవక్తలుద్వారా

యెహోవా నాతో ఇట్లనెను ప్రవక్తలు నా నామమును బట్టి అబద్ధములు ప్రకటించుచున్నారు, నేను వారిని పంపలేదు, వారికి ఆజ్ఞ ఇయ్యలేదు, వారితో మాటలాడలేదు, వారు అసత్య దర్శనమును శకునమును మాయతంత్రమును తమ హృదయమున పుట్టిన వంచనలను ప్రకటన చేయుచున్నారు.

— యిర్మీయా 14:14

ఆ కాలమందు అబద్ధపు క్రీస్తులును అబద్ధపు ప్రవక్తలును వచ్చి, సాధ్యమైన యెడల ఏర్పరచబడిన వారిని మోసపుచ్చుటకై సూచక క్రియలను మహాత్కార్యములను అగుపరచెదరు.

— మార్కు 13:22

### మృతులలో మాట్లాడుటద్వారా:

దైవాత్మతో నిండి దావీదు కుమారునితో చెబుతున్నాడు: - ఇప్పుడు చనిపోయెను - నా యొద్దకు మరల రాడు. —2 సమూయేలు 12:23

అపవిత్రాత్మలతో సంభాషించరాదు. అధికారముతో యేసు నామమున విడువమని ఆజ్ఞ ఇవ్వవలెను. పంచాగము, మంత్రము, ఇంద్రజాలము మీద నమ్మిక పెట్టరాదు, రక్షణ యెహోవా అధీనము. — సామెతలు 21:31b

### సాతాను పుస్తకములు, విగ్రహములను నాశనము చెయ్యండి:

మాంత్రిక విద్య అభ్యసించినవారు అనేకులు తమ పుస్తకములు తెచ్చి, అందరి యెదుట వాటిని కాల్చివేసిరి. వారు లెక్క చూడగా వాటి వెల యేబదివేల వెండి రూకలాయెను. ఇంత ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రబలమై వ్యాపించెను.

—అపోస్తలుల కార్యములు 19:19, 20

# 18 క్రీస్తు సెక్స్ సృజించాడు సాతాను దాన్ని దుర్వినియోగపర్చాడు

***సెక్స్ వివాహమునకు మాత్రమే సృజించబడింది***

దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదామునొద్దకు తీసుకుని వచ్చెను. కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును, వారు ఏక శరీరమై యుందురు. - ఆది కాండము 2:22, మరియు 24

వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనదిగాను ఉండవలెను; వేశ్యాసంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పుతీర్చును.

-హెబ్రీయులకు 13:4

వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడై యున్న లోభియైనను, క్రీస్తుయొక్కయు దేవుని యొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును. -ఎఫెసీయులకు 5:5

మరియు పెండ్లియైన వారికి నేను కాదు ప్రభువే ఆజ్ఞాపించునదేమనగా, భార్య భర్తను ఎడబాయకూడదు. ఎడబాసిన యెడల పెండ్లి చేసికొనకుండవలెను. లేదా, తన భర్తతో సమాధానపడ వలెను. మరియు భర్త తన భార్యను పరిత్యజింపకూడదు. -1 కొరింథీ 7:10, 11

*(రోమా 7:2, మార్కు 10:9 చదువు.)*

అవిధేయత వెనుక అపవాది వుండును.

అపవాది మొదట నుండి పాపము చేయుచున్నాడు గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి. - 1 యోహాను 3:8a

***విధేయతగా వున్న వానికి దాసులము***

లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో, అది చావు నిమిత్తముగా పాపమునకే గాని, నీతిని నిమిత్తముగా విధేయతకేగాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరు గదా? -రోమా 6:16a

# జారత్వము మరియు వ్యభిచారము దేవుని విరుద్ధముగా తిరుగబడినవి 

వ్యభిచరింపకూడదు -నిర్గమ కాండము. 20:14

మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. - 1 థెస్సలొనీకయులకు 4:3

పరుని భార్యతో వ్యభిచరించిన వానికి, అనగా తన పొరుగువాని భార్యతో వ్యభిచరించిన వానికిని ఆ వ్యభిచారిణికిని మరణ శిక్ష విధింపవలెను.
లేవీయకాండము 20:10

### దేహము జారత్వము నిమిత్తము కాదు

దేహము జారత్వము నిమిత్తము కాదుగాని, ప్రభువు నిమిత్తమే, ప్రభువు దేహము నిమిత్తమే. మీ దేహములు క్రీస్తునకు అవయవములై యున్నవని మీరెరుగరా? జారత్వమునకు దూరముగా పారిపోవుడి. మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నదిగాని జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేయుచున్నాడు.

-1 కొరింథీయులకు 6:13b, 15a మరియు 18

### తల్లిదండ్రులు సెక్స్ పాపములు అర్ధగించుట

మీ దేశము వ్యభిచరింపకయు దుష్కామ ప్రవర్తనతో నిండకయు ఉండునట్లు నీ కుమార్తె వ్యభిచారిణియగుటకై ఆమెను వేశ్యగా చేయకూడదు. - లేవీ కాండము 19:29

**జారత్వము:-** వివాహము కాని వారి మధ్య జరిగే, లైంగిక సంబంధము.

**వ్యభిచారము:** వివాహమైన తరువాత భార్యతో కాకుండా వేరే స్త్రీతో వున్న లైంగిక సంబంధము.

# 20 యేసుక్రీస్తు మరణము ద్వారా సాతాను అపజయము పొందింది

ఆదామునందు అందురు ఏలాగు మృతి పొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. -1 కొరింథీ 15:22

కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గల వారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలముగల వానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును, ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను.

-హెబ్రీ 2:14,15

అపవాదియొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను.

-1 యోహాను 3:8b

మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతి పొందక యుండుట వలనను, మీరు మృతులై యుండగా, దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మనమీద ఋణముగాను, మనకు విరోధముగానుండిన పత్రమును మేకులలో సిలువకు కొట్టి, దానిమీద చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డము లేకుండ దానిని ఎత్తివేసి మన అపరాధములనన్నిటిని క్షమించి, ఆయనతతో కూడ మిమ్మును జీవింపచేసెను; ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసి, సిలువచేత జయోత్సవముతతో వారినిపట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను.

- కొలొస్సయులకు 2:15

## క్రీస్తులో మనకు దుర్నీతి

మన క్రియలను బట్టి కాక తన స్వకీయ సంకల్పమును బట్టియు, అనాదికాలముననే క్రీస్తు యేసునందు మనకు అనుగ్రహింపబడినదియు, క్రీస్తు యేసును మన రక్షకుని ప్రత్యక్షత వలన బయలుపరచబడినదియునైన తన కృపను బట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను. ఆ క్రీస్తు యేసు, మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను సువార్త వలన వెలుగులోనికి తెచ్చెను.

- 2 తిమోతికి 1:9,10

మీ విరోధియైన అపవాది గర్జించు సింహము వలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు. లోకమందున్న మీ సహోదరుల యందు ఈ విధమైన శ్రమలే నెరవేరుచున్నవని యెరిగి, విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి.
- 1 పేతురు 5:8b,9

మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాధులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము. అందుచేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తము నెరవేర్చిన వారై నిలువబడుటకును శక్తిమంతులగునట్లు, దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలాగనగా మీ నడుమునకు సత్యమను దట్టికట్టుకొని నీతియను మైమరువు తొడుగుకొని పాదములకు సమాధాన సువార్తవలననైన సిద్ధ మనస్సును జోడు తొడుగుకుని నిలువబడుడి. ఇవన్నియుగాక విశ్వాసమను డాలుపట్టుకొనుడి, దానితో మీరు దుష్టుని అగ్నిబాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మఖడ్గమును ధరించుకొనుడి. ఆత్మ వలన ప్రతి సమయమునందును ప్రతివిధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు. -1 ఎఫెసీయులకు 6:11-18a

కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదుని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్దనుండి పారిపోవును. -యాకోబు 4:7

మీలో ఉన్నవాడు లోకములో ఉన్న వానికంటె గొప్పవాడు గనుక మీరు వారిని జయించియున్నారు. - 1 యోహాను 4:4b

సాతాను ఎందుకు పారిపోవును; మనలో క్రీస్తు ఉన్నాడు గనుక.

## ఆయన దేవుని స్వరం

ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను.
- హెబ్రీయులకు 1:1a, 2

ఆయన శాస్త్రులవలెగాక అధికారముగల వానివలె వారికి బోధించెను. గనుక వారు ఆయన బోధకు ఆశ్చర్యపడిరి. - మార్కు 1:22

ఆకాశమందైనను భూమి మీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి, ఆయన నుండి సమస్తమును కలిగెను, ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే, ఆయన యేసుక్రీస్తు, ఆయనద్వారా సమస్తమును కలిగెను, మనము ఆయన ద్వారా కలిగిన వారము. -1 కొరింథీయులకు 8:6

మరియు ఆయన మనుష్య కుమారుడు గనుక తీర్పు తీర్చుటకు (తండ్రి) అధికారము అనుగ్రహించెను. - యోహాను 5:27

ఆయన పరలోకమునకు వెళ్ళి దూతల మీదను అధికారుల మీదను శక్తుల మీదను అధికారము పొందినవాడై దేవుని కుడి పార్శ్వమున ఉన్నాడు. -1 పేతురు 3:22

తాను మృతులకును సజీవులకును ప్రభువైయుండుటకు ఇందు నిమిత్తమేగదా క్రీస్తుచనిపోయి మరల బ్రదికెను. - రోమా 14:9

అయితే యేసు వారి యొద్దకు వచ్చి - పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. -మత్తయి 28:18

అందుకాయన లేచి గాలిని గద్దించి -నిశ్శబ్దమై ఊరకుండుమని సముద్రముతో చెప్పగా, గాలి అణగి మిక్కిలి నిమ్మళమాయెను.

-మార్కు 4:39

### ఆయన అధికారముతో స్వస్థపర్చెను

అయితే పాపములు, క్షమించుటకు భూమిమీద మనుష్య కుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొనవలెనని వారితో చెప్పి, పక్ష వాయువుగల వానిని చూచి - నీవు లేచి నీ పరుపెత్తికొని యింటికి పొమ్మని నీతో చెప్పుచున్నానననెను. తక్షణమే వాడు లేచి, పరుపెత్తికొని, వారందరి యెదుట నడచిపోయెను గనుక, వారందరు విభ్రాంతి నొంది మనమీలాటి కార్యములను ఎన్నడును చూడలేదని చెప్పుకొనుచు దేవుని మహిమ పరచిరి.

- మార్కు 2:10 - 12

### యేసుక్రీస్తు అపవిత్రాత్మలను వెళ్ళగొట్టెను

యేసు క్రీస్తు ఊరకుండుము వానిని విడిచిపొమ్మని దానిని గద్దింపగా ఆ అపవిత్రాత్మ వానిని విలవిలలాడించి పెద్ద కేకవేసి వాని విడిచి పోయెను. అందరును విస్మయమొంది ఇదేమిటో? యిది క్రొత్త బోధగా ఉన్నదే ఈయన అధికారముతో అపవిత్రాత్మలకును ఆజ్ఞాపింపగా అవి ఆయనకు లోబడుచున్నవని యొకనితో ఒకడు చెప్పుకొనిరి.

-మార్కు 1:26, 27

### అధికారములో మరణించినవారిని లేపెను

దగ్గరకకు వచ్చి పాడెను ముట్టగా మోయుచున్నవారు నిలిచిరి. ఆయన చిన్నవాడా, లెమ్మని నీతతో చెప్పుచున్నాననగా, ఆ చనిపోయిన వాడు లేచి కూర్చుండి మాటలాడసాగెను.ఆయన అతనిని అతని తల్లికి అప్పగించెను. యేసుక్రీస్తు అనుచరులకు అధికారము శక్తినిచ్చును.

- లూకా 7:14, 15

# ఇదిగో పాములను తేళ్ళను త్రొక్కుటకును శత్రువు బలమంతటి మీదను మీకు అధికారము

ఇదిగో పాములను తేళ్ళను త్రొక్కుటకును శత్రువు బలమంతటి మీదను మీకు అధికారము అనుగ్రహించియున్నాను. ఏదియు మీకెంతమాత్రమును హాని చేయదు.
- లూకా 10:19

'ఆయన తన పండ్రెండుమంది శిష్యులను పిలిచి, సమస్తమైన దయ్యముల మీద శక్తిని అధికారమును, రోగములు స్వస్థపరచు వరమును వారికనుగ్రహించి.' - లూకా 9:1

ఎవడైనను ఈ కొండను చూచి - నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.
-మార్కు 11:23

నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును. -యోహాను 14:12a

అందుకు యేసు నీవలననైతే, నమ్మువానికి సమస్తమును సాధ్యమేయని వానితో చెప్పెను.
- మార్కు 9:23

పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో, ఆయన క్రీస్తునందు వినియోగ పరచిన బలాతిశయమును బట్టి విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరిమితమైన మహాత్మ్యమెట్టిదో, మీరు తెలిసికొనవలెను.
ఎఫేసీయులకు 1:19

నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను. - ఫిలిప్పీ 4:13

### *యేసుక్రీస్తు నామమున వాటిని గద్దించి వదిలిపొమ్మని ఆజ్ఞాపించు*

ఎందుకనగా ఆయన అపవిత్రత్మా, యీ మనుష్యుని విడిచిపొమ్మని వానితో చెప్పెను. మరియు ఆయన నీ పేరేమని వాని నడుగగా వాడు - నా పేరు సేనయేలయనగా మేము అనేకులమని చెప్పి - యేసు వాటికి సెలవియ్యగా ఆ అపవిత్రాత్మలు వానిని విడిచి పందులలో ప్రవేశించెను.

- మార్కు 5:8,9 మరియు 13b

మూగవైన చెవిటి దయ్యమా, వానిని వదిలిపొమ్ము, ఇక వానిలో ప్రవేశింపవద్దని నీకు ఆజ్ఞాపించుచున్నానని చెప్పి ఆ అపవిత్రాత్మను గద్దించెను. అప్పుడు అది కేకవేసి వానినెంతో విలవిలలాడించి వదిలిపోయెను. అంతట వాడు చచ్చినవానివలె ఉండెను గనుక అనేకులు వాడు చనిపోయెననిరి. అయితే యేసు వాని చెయ్యిపట్టివాని లేవనెత్తగా వాడు నిలువబడెను. ప్రార్థనవలననే, (ఉపవాసము వలననే)గాని మరి దేనివలననైనను ఈ విధమైనది వదలిపోవుట అసాధ్యమని వారితో చెప్పెను.

- మార్కు 9:25b-27 మరియు 29b

నీవు ఈమెను వదలిపొమ్మని యేసుక్రీస్తు నామమున ఆజ్ఞాపించుచున్నానని ఆ దయ్యముతో చెప్పెను, వెంటనే అది ఆమెను వదలిపోయెను.

అపొస్తలుల కార్యములు 16:18b

అందుకు యేసు ఊరకుండుము, ఇతనిని వదలిపొమ్మని దానిని గద్దింపగా, దయ్యము వానిని వారి మధ్యను పడద్రోసి, వానికి ఏ హానియు చేయక వదలిపోయెను. - లూకా 4:35

# యేసుక్రీస్తు నామము గొప్పది

అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమి మీద ఉన్నవారిలోగాని, భూమి క్రిందఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును.

- ఫిలిప్పీయులకు 2:9,10 వ

మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమపరచబడుటకై దానిని చేతును.

- యోహాను 14:13

నేను నా భార్య కుటుంబముతో విశ్వాసముతో క్రీస్తు సువార్త ప్రకటించుటకు తిరిగిగి ఆఫ్రికా దేశము వెళ్ళితిమి. ఒకరోజు రాత్రి అపవిత్రాత్మ నామీద పడిన వెంటనే మేలుకొంటిని. నిజమా కాదా అని నా మోకాలుని దాని మోకాలుతో తాకినప్పుడు, వెంటనే నా మోకాలును గొప్ప శక్తితో నెట్టి వేసింది. వెంటనే నా గొంతు మీదికి వచ్చి నాకు వూపిరి తిరకుండా చేసింది. ఆ సమయములో యేసుక్రీస్తు నాకు సహాయము చెయ్యి అని నేను బిగ్గరగా మొరపెట్టాను. చివరికి నన్ను విడిచిపెట్టింది. అది మొదలుకొని నా 38 సంవత్సరాల్లో ఆ విధముగా ఎప్పుడు జరుగలేదు. యేసుక్రీస్తు నామములో అద్భుతమైన శక్తి వుంది. ప్రభువు నామముతో సాతానుడిని, దయ్యములను వెళ్ళకొట్టవచ్చును. ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వారు రక్షింపబడును (రోమా 10:13).

ఒక రోజు ఒక సహోదరి నా భార్యతో ఈ విధముగా మనవి చేసింది. కాలేజిలో ఒక యౌవనస్థుడు సీకారుకు రైలు పట్టాల వైపు నడుచుకుంటు తీసుకొని వెళ్ళి, ఒక ప్రత్యేక స్థలము

యొద్ద నన్ను చంపుటకు బలవంతము చేసి, నేను రైలుక్రింద పడి మరణించానని ప్రకటించటాని ప్రయత్నించాడు. అయితే ప్రభువు నామములో ఆజ్ఞాపించినప్పుడు వాడు శక్తిలేనివాడై, యేసుక్రీస్తు నామములో తీరిక కాలేజి ఆవరణకు నా ముందు అతన్ని నడిపించినట్లు తెలియచేసింది.

మరొక సహోదరి నాతోను నా భార్యతోను చెప్పింది ఏమంటే, ఆమె యౌవన కాలములో భవిష్యత్‌లో జరుగువాటిని గురించి చెప్పే వారిని తన గృహమునకు ఆహ్వానించింది. ఆ తరువాత అ పవిత్రాత్మలు వెయింటిలో వున్న సామాగ్రిని కదలుట మొదలుపెట్టినవి. అయితే ప్రభువు నామములోవాటిని గృహము నుండి వెళ్ళ గొట్టినదని తెలియచేసింది. తరువాత యేసు నామములో వున్న శక్తిని గ్రహించింది. యేసుక్రీస్తును సొంత రక్షకుడుగా ఒప్పుకొన్నది.

సాతాను లేక దయ్యములకు ఎప్పుడు కూడా దయ చూపవద్దు. నీవు దేవుని యందు కాకుండా వారివైపు వుండేటట్లు చేయుట వారి ముఖ్య ఉద్దేశ్యము. ఒక సంఘపెద్ద శరీర బలహీనముతో మనను కలవరము, చెంది సాతాను తనతో చెప్పిన విషయములను నాకు తెలియచేసెను. సాతానుడి ఒకసారి అవకాశమివ్వమని నాకు చెప్పెను. అయితే సాతాను ప్రజలను మోసగించేది, దాని మాటలు ఒక్కపైన నమ్మ సౌఖ్యము కావు అని సర్వశక్తిగల ప్రభువు నామములో అసంఘ పెద్దలో వున్న సాతాను వదలి వెళ్ళమని గద్దించితిని. వెంటనే అతను మీరు ఈ రోజు ఇక్కడకు వచ్చినందు ఆనందిస్తున్నాను. చెప్పి సమాధానముతో ఇంటికి వెళ్ళెను. అయన చనిపోగ ముందు ఐదువారములు క్రీస్తులో సమాధానము కలిగి మరణించెను.

- వాట్సన్ గుడ్‌మేన్

### యేసు క్రీస్తు సృజించినదేవుడు

ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాను, అదృశ్యమైనవిగాను, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను, అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయనద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను.

- కొలొస్సయులకు 1:16

### యేసుక్రీస్తు సమాధానము, వెలుగునిచ్చును

మనపాదములను సమాధాన, మార్గములోనికి నడిపించునట్లు చీకటిలోను మరణచ్ఛాయలోను కూర్చుండువారికి వెలుగిచ్చుటకై ఆ మహావాత్సల్యమునుబట్టి పైనుండి అయన మనకు అరుణోదయ దర్శనమును గ్రహించెను.

- లూకా 1:79

సమాధాన కర్తయగు ప్రభువుతానే యెల్లప్పుడును ప్రతి విధము చేతను మీకు సమాధానము అనుగ్రహించునుగాక.

-2 థెస్సలొనీకయులకు 3:16a

### సాతాను మరియు దయ్యములు నాశనము చేయును

దొంగ దొంగతనమును, హత్యను, నాశనము చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు.

- యోహాను 10:10a

అపవాది తనకు సమయము కొంచెమే అని తెలిసికొని బహుక్రోధముగలవాడై మీ యొద్దకు దిగివచ్చియున్నాడనని చెప్పెను.

- ప్రకటన 12:12b

### సాతాను అంధకారములు నిచ్చును

భక్తిహీనుల మార్గముగా గాఢాంధకారమయము తాము దేనిమీద పడునది వారికి తెలియదు.

- సామెతలు 4:19

ధనవంతుడు కూడ చనిపోయి పాతిపెట్టబడెను. అప్పుడతడు పాతాళములో బాధపడుచు.

- లూకా 16:22b, 23a

### యేసుక్రీస్తు సత్య సంపూర్ణుడు

ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను. తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి - మీరు నా వాక్యమందు నిలచిన వార్తైతే, నిజముగా నాకకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పగా.

- యోహాను 1:14 మరియు 8:31b, 32

### యేసుక్రీస్తు ప్రేమాస్వరూపి

ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీనివలన ప్రేమయెట్టిదని తెలిసి కొనుచున్నాము. మనము కూడ సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్టబద్ధులమై యున్నాము. - 1 యోహాను 3:16

ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము. - 1 యోహాను 4:19

### సాతాను అబద్ధములకు తండ్రి

మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు, మీ తండ్రి దురాశలు నెరవేర్చగోరుచున్నారు. ఆది నుండి వాడు నరహంతకుడై యుండి సత్యమందు నిలిచిన వాడు కాడు. వానియందు సత్యమే లేదు. వాడు అబద్ధమాడునప్పుడు, తన స్వభావము అనుసరించియే మాటలాడును, వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునై యున్నాడు. - యోహాను 8:44

### సాతాను ద్వేషమును ప్రేరేపించును

లోకము మిమ్మును ద్వేషించిన యెడల మీకంటె ముందుగా నన్ను ద్వేషించెనని మీరెరుగుదురు.

- యోహాను 15:18

శరీర కార్యములు స్పష్టమైయున్నవి, అవేమనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము - విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు.

- గలతీయులకు 5:19, 20

# యేసుక్రీస్తు మరియు సాతాను వ్యత్యాసము

### యేసుక్రీస్తు మన ఆత్మలను పవిత్రులనుగా చేయును

అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల, మనము అన్యోన్య సహవాసముగల వారమైయుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతిపాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును. - 1 యోహాను 1:7

### యేసుక్రీస్తు, ప్రతి పాపమునుండి మనలను రక్షించును

కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయనద్వారా ఉగ్రతనుండి రక్షింపబడుదుము. - రోమా 5:9

### యేసుక్రీస్తు నిత్య జీవము నిచ్చును:

అద్వితీయ సత్యదేవుడనైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్య జీవము. -యోహాను 17:3

### సాతాను దేహములను అపవిత్రపర్చును

మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు, మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరము నుండి క్షయ మను పంట కోయును. - గలతీయులకు 6:7, 8a

### సాతాను ప్రజలను ప్రజలను పాపములోనికి చూపివలలో వేసుకొనును

అపవాది మొదట నుండి పాపము చేయుచున్నాడు. గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి. - 1 యోహాను 3:8a

### సాతాను నిత్యమరణ మునకు నడిపించును

గురుగులు దుష్టుని సంబంధులు. వాటిని విత్తిన శత్రువు అపవాది. కోత యుగ సమాప్తి, కోత కోయువారు దేవదూతలు. గురుగులు ఏలాగు కూర్చబడి అగ్నిలో కాల్చి వేయబడునో అలాగే యుగ సమాప్తియందు జరుగును. - మత్తయి 13:38b-40a

### ఇప్పుడు ఈ లోకాధికారి సాతాను

ఇకను మీతో విస్తరించి మాటలాడను. ఈ లోకాధికారి వచ్చుచున్నాడు. నాతో వానికి సంబంధమేమియు లేదు. -యోహాను 14:30

### సాతాను ఈ లోక అధిపతి

ఈ జ్ఞానము పైనుండి దిగి వచ్చునదికాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యములు జ్ఞానవు వంటిదియునై యున్నది. ఏలయనగా, మత్సరమును వివాదమును ఎక్కడ ఉండునో అక్కడ అల్లరియు ప్రతిసీచ కార్యమును ఉండును. - యాకోబు, 3:15,16

సాతానుకి అవకాశమున్నప్పుడు, యేసు క్రీస్తుని బాహ్యంగా ఆరాధించకుండా స్వాతంత్ర్యను నాశనము చేయును. కాని హృదయములో క్రీస్తు కొరకు వున్న ప్రేమను నాశనము చెయ్యలేదు. విశ్వాసముగా వుండు.

మరణాంతము వరకు యేసుక్రీస్తుకు యదార్థతగా వుండు ప్రభువును గూర్చి మొరపెట్టుచు. యేసు ప్రభువా, నా ఆత్మను చేర్చుకొనుమని స్తెఫను పలుకుచుండగా వారు అతనిని రాళ్లతో కొట్టిరి. అతడు మోకాళ్లూని - ప్రభువా వారిమీద ఈ పాపము మోపకుమని గొప్ప శబ్దముతో పలికెను. ఈ మాట పలికి నిద్రించెను. సౌలు అతని చావునకు సమ్మతించెను. అపోస్తలు 7:59, 60

### యేసుక్రీస్తు ప్రపంచ రాజ్య పాలన చేయును

ఇది మొదలుకొని మితిలేకుండ దానికి వృద్ధియు క్షేమమును కలుగునట్లు సర్వ కాలము దావీదు సింహాసనమును రాజ్యమును నియమించును న్యాయము వలనను నీతి వలనను రాజ్యమును స్థిరపరచుటకు అతడు సింహాసనాసీనుడై రాజ్య పరిపాలన చేయును. -యెషయా 9:7a

## మనుష్యుడు పాపము చేయుటకు సాతాను అధికారమిచ్చును

సహోదరులారా ప్రభువు దినమిప్పుడే వచ్చియున్నట్టుగా ఆత్మ వలననైనను, మాట వలననైనను, మాయొద్ద నుండి వచ్చినదని చెప్పిన పత్రిక వలననైనను, ఎవడైనను చెప్పిన యెడల - మొదట భ్రష్టత్వము సంభవించి నాశనపాత్రుడగు పాప పురుషుడు, బయలు పడితేనేగాని ఆ దినము రాదు. ఏది దేవుడనబడునో, ఏది పూజింపబడునో, దానినంతటిని ఎదిరించుచు, దానికంతటికి పైగా వాడు తన్నుతానే హెచ్చించుకొనుచు, తాను దేవుడునని తన్ను కనుపరచుకొనుచు, దేవుని ఆలయములో కూర్చుండును గనుక ఏ విధముగానైనను ఎవడును మిమ్మును మోసపరచనియ్యకుడి. అప్పుడా ధర్మ విరోధ బయలుపరచబడును. ప్రభువైన యేసు తన నోటి యూపిరి చేత వానిని సంహరించి తన ఆగమన ప్రకాశము చేత నాశనము చేయును. నశించుచున్న వారు తాము రక్షింపబడుటకై సత్య విషయమైన ప్రేమను అవలంబింపకపోయిరి గనుక, వాని రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను, నానావిధములైన సూచక క్రియలతోను, మహాత్కార్యములతోను.

2 థెస్సలొనీకయులకు 2:1,3,4,8,9

ఘట సర్పము తన బలమును తన సింహాసనమును గొప్ప అధికారమును ఇచ్చెను. ప్రతి వంశము మీదను ప్రతి ప్రజమీదను ఆయా భాషలు మాటలాడు వారి మీదను ప్రతి జనము మీదను అధికారము దానికియ్యబడెను.

- ప్రకటన 13:2b మరియు 7b

ఆ మృగమునకు అధికారమిచ్చినందున వారు ఘట సర్పమునకు నమస్కారము చేసిరి. మరియు వారు ఈ మృగముతో సాటి యెవడు దానితో యుద్ధము చేయగలవాడెవడు? అని చెప్పుకొనుచు ఆ మృగమునకు నమస్కారము చేసిరి.

- ప్రకటన 13:4

ఆ రాజు మహోన్నతునికి విరోధముగా మాటలాడుచు మహోన్నతుని భక్తులను నలుగగొట్టును; అతడు పండుగ కాలములను న్యాయపద్ధతులను నివారణ చేయబూనుకొనుచు; వారు ఒక కాలము కాలములు అర్థ కాలము అతని వశమున నుంచబడుదురు. అతని యధికారము నశింపజేయుటకును నిర్మూలన చేయుటకును తీర్పు విధింపబడెను. గనుక అది కొట్టి వేయబడును. - దాని యేలు 7:25, 26

మరియు నలువది రెండు నెలలు తన కార్యము జరుపనధికారము దానికి ఏర్పాటాయెను. గనుక దేవుని దూషించుటకును, ఆయన నామమును, ఆయన గుడారమును, పరలోక నివాసులను దూషించుటకును అది తన నోరు తెరచెను. మరియు పరిశుద్ధులతో యుద్ధము చేయను. వారిని జయింపను దానికి అధికారమియ్యబడెను. భూ నివాసులందరును, అనగా జగదుత్పత్తి మొదలుకొని వధింపబడి యున్న గొఱ్ఱెపిల్లయొక్క జీవ గ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగమునకు నమస్కారము చేయుదురు. ఎవడైనను చెవిగలవాడైతే వినును గాక.

- ప్రకటన 13; 5b-9

విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడుము, నిత్య జీవము చేపట్టుము. దాని పొందుటకు నీవు

పిలువబడి అనేక సాక్షుల యెదుట మంచచి ఒప్పుకోలు ఒప్పుకొంటివి.

—1 తిమోతికి 6:12

# క్రీస్తు విరోధి ప్రతిమను ఎప్పుడు ఆరాధించవద్దు

### *క్రీస్తు విరోధికి ప్రపంచ మతాధికారులు ఈలోకము నుమోసపర్చుటకు సహాయ పడుదురు*

కత్తి దెబ్బ తినియు బ్రదికిన యీ క్రూరమృగమునకు ప్రతిమను చేయవలెనని అది భూనివాసులతో చెప్పుచు, ఆ మృగము ఎదుట చేయుటకు తనకియ్యబడిన సూచనల వలన భూనివాసులను మోసపుచ్చుచున్నది. మరియు ఆ మృగము యొక్క ప్రతిమ మాటలాడునట్లును, ఆ మృగముయొక్క ప్రతిమకు నమస్కారము చేయని వారిని హతము చేయునట్లును, ఆ మృగముయొక్క ప్రతిమకు ప్రాణమిచ్చుటకై దానికి అధికారము ఇయ్యబడెను. ఆ మృగపు ప్రతిమకు నమస్కరించిన వారిని మోసపరచిన ఆ అబద్ధప్రవక్తయు, పట్టుబడి వారిద్దరు గంధకముతో మండు అగ్నిగుండములో ప్రాణముతోనే వేయబడిరి.

- ప్రకటన 13:14,15 మరియు 19:20b

### *దేవుని ప్రజలు ఇతర దేవుళ్ళను తిరస్కరిస్తారు*

మేము సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమిగల యీ అగ్నిగుండములో నుండి మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడు, మరియు నీ వశమున పడకుండ ఆయన మమ్మును రక్షించును. ఒకవేళ ఆయన రక్షింపకపోయినను. రాజా నీ దేవతలను మేము పూజింపమనియు, నీవు నిలువబెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరింపమనియు తెలిసికొనుము. -దానియేలు 3:17,18

కాగా కొద్దివారు గాని గొప్పవారుగానని, ధనికులు గానని, దరిద్రులుగానని, స్వతంత్రులుగాని దాసులుగానని, అందరును తమకుడి చేతిమీదనైనను తమ నొసటియందైనను ముద్ర వేయుంచుకొనునట్లును, ఆ ముద్ర, అనగా ఆ మృగము పేరైనను దాని పేరిటి సంఖ్యయైనను గలవాడు తప్ప, క్రయవిక్రయములు చేయుటకు మరియెవనికిని అధికారము లేకుండునట్లును అది వారిని బలవంతము చేయుచున్నది. బుద్ధిగలవాడు మృగము యొక్క సంఖ్యను లెక్కించవనిమ్ము; అదియొక మనుష్యుని సంఖ్యయే, ఆ సంఖ్య ఆరువందల అరువదియారు ఇందులో జ్ఞానము కలదు. - ప్రకటన 13:16-18

### రక్షణ పొందిన వారికి మంచి రోజు వస్తుంది

వీరు మహాశ్రమలనుండి వచ్చిన వారు; గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపు చేసికొనిరి. అందువలన వారు దేవుని సంహాసనము ఎదుట ఉండి రాత్రింబగళ్లు ఆయన ఆలయములో ఆయనను సేవించుచున్నారు. సింహాసనాసీనుడైన వాడుతానే తన గుడారము వారిమీద కప్పును వారికి ఇకమీదట ఆకలియైనను దాహమైనను ఉండదు, సూర్యుని యెండయైనను ఏ వడగాలియైనను వారికి తగులదు. ఏలయనగా సింహాసన మధ్యమందుండు గొఱ్ఱెపిల్ల వారికి కాపరియై జీవ జలముల బుగ్గలయొద్దకు వారిని నడిపించును, దేవుడే వారి కన్నుల నుండి ప్రతిబాష్ప బిందువును తుడిచి వేయును.

- ప్రకటన 7:14-17

కడుపు నిండుగా నరకము వెళ్ళుటకంటే ఆకలితో పరలోకము వెళ్ళుట మంచిది.

# 36 క్రీస్తు విరోధిని ఆరాధించువారు అందరు లేక క్రయ విక్రయములుగల ముద్రను వారి దేహముపై పొందువారు మరణించెదరు

మరియు వేరొకదూత, అనగా మూడవ దూత వీరి వెంబడి వచ్చి గొప్ప స్వరముతో ఈలాగు చెప్పెను. ఆ క్రూర మృగమునకు గాని దాని ప్రతిమకుగాని యెవడైనను నమస్కారము చేసి, తన నొసటియందేవి చేతి మీదనేమి ఆ ముద్ర వేయించుకొనిన యెడల ఏమియు కలబడకుండ దేవుని ఉగ్రతపాత్రలో పోయబడిన దేవుని కోపమను మద్యమను వాడుత్రాగును. పరిశుద్ధ దూతల యెదుటను గొఱ్ఱెపిల్ల యెదుటను అగ్ని గంధకముల చేతవాడు బాధింపబడును. వారి బాధ సంబంధమైన పొగ యుగయుగములు లేచును. ఆ క్రూరమృగమునకు గానని దానని ప్రతిమకుగాని నమస్కారము చేయువారును, దాని పేరుగల ముద్ర ఎవడైనను వేయించుకొనిన యెడల వాడును రాత్రింబగళ్లు నెమ్మదిలేనివారై యుందురు. దేవుని ఆజ్ఞలను యేసును గూర్చిన విశ్వాసమును గైకొనుచున్న పరిశుద్ధుల ఓర్పు ఇందులో కనబడును. అంతట ఇప్పటినుండి ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులని వ్రాయుమని పరలోకమునుండి యొక స్వరము చెప్పగా వింటిని, నిమే, వారు తమ ప్రయాసములు మానని విశ్రాంతి పొందుదురు, వారి క్రియలు వారివెంట పోవునని ఆత్మ చెప్పుచున్నాడు.

- ప్రకటన 14:9-13

# దేవుని ఆగ్రహము ఈ భూలోకము లోకి రాకముందు సాతాను ముద్ర మరియు ఆకారమునకు జయము కలుగను



ఏడు తెగుళ్ళు చేతపట్టుకొనియున్న యేడుగురు దూతలు ఇవే కడవరి తెగుళ్ళు, వీటితో దేవుని కోపము సమాప్తమాయెను. మరియు అగ్నితో కలిసియున్నట్టిది సముద్రము వంటిది ఒకటి నేను చూచితిని. ఆ క్రూరమృగమునకును దానని ప్రతిమకును దానని పేరుగల సంఖ్యకును లోబడకవాటిని జయించినవారు దేవుని వీణలుగలవారై, ఆ స్ఫటికపు సముద్రము నొద్ద నిలిచి యుండుట చూచితిని వారు ప్రభువా, దేవా, సర్వాధికారీ, నీ క్రియలు ఘనమైనవి, ఆశ్చర్యమైనవి, యుగములకు రాజా, నీ మార్గములు న్యాయములును సత్యములునై యున్నవి. - ప్రకటన 15:1b, 3

మరియు మీరు పోయి దేవుని కోపముతో నిండిన ఆ యేడు పాత్రలను భూమి మీద కుమ్మరించుడని ఆలయములో నుండి గొప్ప స్వరము ఆ యేడుగురు దేవదూతలతో చెప్పగా వింటిని. - ప్రకటన 16:1

*మత విరోధము చేత శిరచ్ఛేదలో ప్రభుత్వం చేసుట*

అంతట సింహాసనములను చూచితిని; వాటి మీద ఆసీనులైయుండు వారికి విమర్శ చేయుటకు అధికారము ఇయ్యబడెను. మరియు క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారము చేయక తమనొసళ్ళయందు గానని చేతులయందుగాని దాని ముద్ర వేయించుకొనని వారిని, యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును దేవుని వాక్యము నిమిత్తమును శిరచ్ఛేదనము చేయబడిన వారి ఆత్మలను చూచితిని. వారు బ్రదికినవారై, వెయ్యి సంవత్సరములు క్రీస్తుతో కూడ రాజ్యము చేసిరి. - ప్రకటన 20:4b

# హార్మెగిద్దోను, యేసుక్రీస్తు జరుగకుండా ఆపు చేసెను

### సాతాను రాజ్యములను యుద్ధమునకు పోగుచేయును

అవి సూచనలు చేయునట్టి దయ్యముల ఆత్మలే, అవి సర్వాధికారియైన దేవుని మహాదినమున జరుగు యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులను పోగు చేయవలెనని వారి యొద్దకు బయలు వెళ్ళి, హెబ్రీ భాషలో హార్మెగిద్దోనను, చోటుకు వారినని పోగు చేసెను. ఇదిగో నేను దొంగవలె వచ్చుచున్నాను; తాను దిగంబరుడుగా సంచరించుచున్నందున జనులు తన దిసమొలను చూతురేమో అని మెలకువగా ఉండి తన వస్త్రము కాపాడుకొనువాడు ధన్యుడు.

- ప్రకటన 16:14 - 16

### ఇశ్రాయేలు దేశమును, ఆయన ప్రత్యేకించిన బిడ్డలను క్రీస్తు విడుదల చేసును.

నేను యెరూషలేము చుట్టునున్న జనులకందరికి మత్తుపుట్టించు పాత్రగా చేయబోవుచున్నాను. ఆ దినమందు నేను యెరూషలేమును సమస్తమైన జనులకకు బరువైన రాయిగా చేతులను, దానిని ఎత్తివేయు వారందరు మిక్కిలి గాయపడుదురు. భూజనులందరును దానికి విరోధులై కూడుదురు. అప్పుడు యెహోవా బయలుదేరి తాను యుద్ధకాలమున యుద్ధము చేయు రీతిగా ఆ అన్యజనులతో యుద్ధము చేయును. మరియు యెహోవా తెగుళ్లు పుట్టించి యెరూషలేము మీద యుద్ధము చేసిన జనములనందరిని ఈలాగున మొత్తును. వారు నిలిచి యున్న పాటుననే వారి దేహములు కుళ్లిపోవును, వారి కన్నులు కనుతొఱ్ఱలలో ఉండియే కుళ్లిపోవును. వారి నాలుకలు నోళ్ళలో ఉండియే కుళ్లిపోవును.

- జెకర్యా 12:2a; 14:3,12

దేవుడు మన పక్షమున నుండగా మనకు విరోధియెవడు. - రోమా 8:31b

దుర్నీతి చేత సత్యమును అడ్డగించు మనుష్యులయొక్క సమస్త భక్తిహీనత మీదను, దుర్నీతిమీదను దేవుని కోపము పరలోకమునుండి బయలుపరచబడుచున్నది. - రోమా 1:18

జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము బయలువెడలుచున్నది. ఆయన ఇనుపదండముతో వారిని ఏలును, ఆయనే సర్వాధికారియగు దేవుని తీక్షణమైన ఉగ్రతను మధ్యపు తొట్టి త్రొక్కును. రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును అను నామము ఆయన వస్త్రము మీదను తొడమీదను వ్రాయబడియున్నది. - ప్రకటన 19:15,16

ఆయన యుగయుగముల వరకు ఏలుననెను. - ప్రకటన 11:15b

క్రీస్తు విరోధి కొన్ని సంవత్సరములు పరిపాలించును. *యేసు క్రీస్తు ఒక్కడే 1,000 సంవత్సరములు పాలించును. అప్పుడు యుగయుగములు ఏలును.*

వీరు దేవునికి క్రీస్తుకును యాజకులై క్రీస్తుతో కూడా వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు. ప్రకటన 20:6b

ఆ రాజుల కాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును దానికెన్నటికిని నాశనము కలుగదు.

-దానియేలు 2:44a

**అన్యజనులు యేసుక్రీస్తు ప్రభువును ఆరాధించుదురు.**

నీవు సృజించిన అన్య జనులందరును వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేయుదురు. నీ నామమును ఘనపరుచుదురు.

- కీర్తనలు 86:10

# సాతాను పోరాటములో ఓడిపోవును

అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. మిఖాయేలును అతని దూతలును ఆ ఘట సర్పముతో యుద్ధము చేయవలెనని యుండగా, ఆ ఘటసర్పమును దాని దూతలును యుద్ధము చేసిరిగాని గెలువలేకపోయిరి గనుక పరలోకమందు వారికిక స్థలము లేకపోయెను. కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు, సాతాననియు పేరుగల అది సర్పమైన ఆ మహాఘట సర్పము పడద్రోయబడెను. అది భూమి మీంద పడద్రోయబడెను. దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి. మరియు ఒక గొప్ప స్వరము. పరలోకమందు ఈలాగు చెప్పుట వింటిని - రాత్రింబగళ్లు మన దేవుని యెదుట మన సహోదరుల మీద నేరము మోపువాడైన అపవాది పడద్రోయబడియున్నాడు గనుక ఇప్పుడు రక్షణయు శక్తియు రాజ్యమును మన దేవుని వాయెను. ఇప్పుడు అధికారము ఆయన క్రీస్తుదాయెను. - ప్రకటన 12:7-10

### *యుద్ధము జయించుటకు ఆయుధములు:*

వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించి యున్నారు గాని, మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించిన వారు కారు.

- ప్రకటన 12:11

### *సాతానుడి నిత్య జీవము యొక్క గతి*

పరలోకములోనుండి అగ్ని దిగివచ్చి వారిని దహించెను. వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడెను. అచ్చట ఆ క్రూరమృగమును అబద్ధ ప్రవక్తయు ఉన్నారు. వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు. - ప్రకటన 20:9b, 10

సాతాను, పరిశుద్ధమైన సంతోషమును యుగయుగములు విధేయత కలిగగి వుండవలసింది కాని దేవుని రాజ్యము ఏలుటకు ప్రయత్నించెను. *(యెషయా 14:13 చదవండి.)*

*యేసుక్రీస్తు ప్రభువు యుగయుగములు ఏలును*

యెహోవా, భూమ్యాకాశములయందుండు సమస్తమును నీవశము మహాత్మ్యమును పరాక్రమమును ప్రభావమును తేజస్సును ఘనతయు నీకే చెందుచున్నవి. యెహోవా రాజ్యమునీది, నీవు అందరి మీదను నిన్ను అధిపతిగా హెచ్చుచుకొని యున్నావు.

- దినవృత్తాంతములు 29:11

ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. ప్రతివాడును తన తన వరుసలోనే బ్రదికింపబడును, ప్రథమ ఫలము క్రీస్తు, తరువాత క్రీస్తు వచ్చినపుడు ఆయన వారు బ్రదికింపబడుదురు. అటు తరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును. అప్పుడు అంతయు వచ్చును. ఎందుకనగా తన శత్రువులందరిని తన పాదముల క్రింద ఉంచువరకు ఆయన రాజ్య పరిపాలన చేయుచుండవలెను. కడపట నశింప జేయబడు శత్రువు మరణము.

- కొరింథీయు 15:22-26

ఏడవ దూత బూర ఊదినప్పుడు పరలోకములో గొప్ప శబ్దములు పుట్టెను. ఆ శబ్దములు ఈ లోకము రాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యమునాయెను. ఆయన యుగయుగముల వరకు ఏలుననెను.

-ప్రకటన 11:15

# సాతాను, దయ్యములు మన శత్రువులు:

సాతాను హోమోసెక్సుతో దేహమును, ఆత్మను నాశనము చేయును. జన్మించని శిశువులను హత్యచేయుట, దయ్యములు స్వాధీనము చేయుట

అటువలె పురుషులు కూడ స్త్రీయొక్క స్వాభావికమైన ధర్మమును విడిచి, పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు, తమ తప్పిదమునకు తగిన ప్రతిఫలమును పొందుచు ఒకరి యెడల ఒకరు కామతప్తులైరి. - రోమా 1:27

యెహోవాకు అసహ్యములైనవి ఆరుగలవు ఏడును ఆయనకు హేయములు, నిరపరాధులను చంపుచేతులు. - సామెతలు 6:16,17b

తనకంటే చెడ్డవైన మరియేడు దయ్యములను వెంటబెట్టుకొని వచ్చును. అవి దానిలో ప్రవేశించి అక్కడనే కాపురముండును. అందుచేత ఆ మనుష్యుని కడపటి స్థితి మొదటిస్థితి కంటే చెడ్డదగును. అలాగే యీ దుష్టతరమువారికిని సంభవించుననెను. -మత్తయి 12:44b,45

ఇది ఆశ్చర్యము కాదు, సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు.

-2 కొరింథీ 11:14

సజీవ దేవుని మాత్రమే వెదకు. భవిష్యత్తును తెలుసుకొనుటకు వేరే దేవుళ్ళను పిలువవద్దు. శరీరక స్వస్థతకు, ఆత్మీయనడుపుదలకు సజీవ దేవుని వెదకు.

దేవుని శత్రువు సాతాను అయన కార్యముల వెనుక వుండి నాశనము చేయుటకు ప్రయత్నించును. సాతాను ప్రజల ద్వారా, తప్పుడు మతముల ద్వారా కార్యములు చేయును. అవి మొదట అద్భుతములుగా వుండును సహాయముగా వుండును కాని చివరికి సాతాను స్వాధీనము చేసుకొనును. వాటినుండి క్రీస్తు మాత్రమే స్వాతంత్రులుగా చేయును.

పరిశుద్ధాత్మ శక్తి తప్ప ఇతర శక్తులకు లోబడవద్దు. అనేకులు అబద్ద ప్రవక్తలు వచ్చి పలువురిని మోసపర్చెదరు. అన్ని శక్తులు పరిశుద్ధాత్మ శక్తులని నమ్మవద్దు. యేసుక్రీస్తు ప్రభువును, బైబిలును మాత్రమే విశ్వసించవలెను. *(ప్రకటన 19:13 చూడండి.)*

యిరుకు మార్గముకు పోకుండా దూరపర్చెభోద అబద్ధము, మోసము

''యేసు వారితో ఇట్లనెను - ఎవడును మిమ్మును మోసపరచకుండ, చూచుకొనుడి. అనేకులు నా పేరట వచ్చి నేనే క్రీస్తునని చెప్పి పలువురిని మోసపరచెదరు. అనేకులు అబద్ధ ప్రవక్తలు వచ్చి పలువురిని మోసపరచెదరు.''

- మత్తయి 24:4,5,11

అనేకులు క్రీస్తు సిలువకు శత్రువులుగా నడుచుకొనుచున్నారు. వీరిని గూర్చి మీతో అనేక పర్యాయములు చెప్పి యిప్పుడును ఏడ్చుచు చెప్పుచున్నాను. నాశనమే వారి అంతము వారి కడుపే వారి దేవుడు. - ఫిలిప్పీ 3:18,19a

## క్షమించుడి క్షమింపబడుదురు

మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును.

- మత్తయి 6:14

## అమూల్యమైన రక్తముచేత విమోచింపబడితాము

పితృపారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని. అమూల్యమైన రక్తం చేత అనగా నిర్దోషమును నిష్కళంకమునకు గొర్రెపిల్లవంటి క్రీస్తురక్తము చేత, విమోచింపబడితిరని మీరెరుగుదురుగదా!

- 1 పేతురు 1:18,19,21a

*పాప ధర్మము ద్వారా ఏలేను*

మేమందరము అపవిత్రులవంటి వారమైతిమి మా నీతిక్రియలన్నియు మురికిగుడ్డ వలెనాయెను మేమందరము ఆకువలె వాడిపోతిమి గాలివాన కొట్టుకొని పోవునట్లుగా మా దోషములు మమ్మును కొట్టుకొనిపోయెను.

- యెషయా 64:6

*అవిధేయతచేత ప్రేరేపించు శక్తికి అధిపతి*

మీరు వాటిని చేయుచు, వాయు మండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించుశక్తికి అధిపతిని అనుసరించి, యీ ప్రపంచ ధర్మము చొప్పున, మును పు నడుచుకొంటిరి. వారితో కలసి మనమందరమును శరీరము యొక్కయు, మనస్సు యొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమువారి వలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకకు పాత్రులమైయుంటిమి.

- ఎఫెసీయులకు 2:2,3

*అవిశ్వాసులైన వారికి ప్రభువు సాతాను*

మా సువార్త మరుగుచేయబడిన యెడల నశించుచున్న వారి విషయములోనే మరుగుచేయబడి యున్నది. దేవుని స్వరూపియై యున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను.

- 2 కొరింథీ 4:3,4

*క్రీస్తుయేసునందున్న వారికి జయము:*

కాబట్టి యిప్పుడు క్రీస్తు యేసు నందున్న వారికి ఏ శిక్షా విధియు లేదు.

- రోమా 8:1

పొలము లోకము, మంచి విత్తనములు రాజ్య సంబంధులు, గురుగులు దుష్టుని సంబంధులు.
- మత్తయి 13:38

మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు, మీ తండ్రి దురాశలు నెరవేర్చగోరుచున్నారు.
- యోహాను 8:44a

### *ఆదాములో, మనము దేవునికి విరోధులము*

నా పక్షమున నుండని వాడు నాకు విరోధి, నాతో కలసి సమకూర్చనివాడు చెదరగొట్టువాడు.
- మత్తయి 12:30

### *క్రీస్తు ఆత్మలో మనము తిరిగి జన్మించాలి*

కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను. - 2 కొరింథీ 5:17

నా గొఱ్ఱెలు నా స్వరము వినును, నేను వాటినెరుగుదును అవి నన్ను వెంబడించును. నేను వాటికిని త్యజీవము నిచ్చుచున్నాను.
- యోహాను 10:27, 28a

### *ఇప్పుడే యేసుక్రీస్తు ప్రభువు సొంత రక్షకుడుగా ఒప్పుకొనుము.*

'ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము.'
- 2 కొరింథీ 6:2b

మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్తదుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.
- 1 యోహాను 1:9

క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను, వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా? అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము.

- రోమా 8:35, 37

దేవుని మూలముగా పుట్టిన వారందరును లోకమును జయించుదురు. లోకమును జయించిన విజయము మన విశ్వాసమే.

- 1 యోహాను 5:4

***జయించువారికి బహుమానము***

సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాటచెవి గలవాడు వినును గాక, జయించు వానికి మరుగైయున్నమన్నాను భుజింపనిత్తును. మరియు అతనికి తెల్లరాతినిత్తును. ఆ రాతిమీద చెక్కబడిన యొక క్రొత్త పేరుండును, పొందిన వానికే గాని అది మరి యెవనికిని తెలియదు.

- ప్రకటన 2:17

నేను నా తండ్రి వలన అధికారము పొందినట్లు జయించుచు, అంతము వరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి జనులమీద అధికారము ఇచ్చెదను. - ప్రకటన 2:26

దేవునికి నీవు చాల ప్రాముఖ్యుడవు. దేవు నీకు చాల ముఖ్యమని కల్వరి నిరూపించు చున్నది.

మా వలన ఏదైన, అయినట్లుగా ఆలోచించుటకు మా యంతట మేమే సమర్థులమని కాదు. మా సామర్థ్యము దేవుని వలననే కలిగి యున్నది.

- 2 కొరింథీ 3:5

# యుగయుగములు ఎవరికి పరిచర్య చేస్తావో నిర్ణయించుకో!

## క్రీస్తు మహిమలో ప్రత్యక్షపరచబడుదురు

మీరు క్రీస్తుతో కూడ లేవబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండియున్నాడు. పైనున్న వాటిమీదనే గాని భూసంబంధమైన వాటి మీద మనస్సు పెట్టుకొనకుడి. ఏలయనగా మీరు మృతి పొందితిరి. మీ జీవము క్రీస్తుతతో కూడ దేవుని యందు దాచబడియున్నది. మనకు జీవమైన యున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమయందు ప్రత్యక్షపరచబడుదురు. వాటి వలన దేవుని ఉగ్రత అవిధేయులు మీదికి వచ్చును.

- కొలొస్సయులకు 3:1,2,4-6

## లేక యుగయుగములు సాతానుతో శాపగ్రస్తుడవై యుండు

అప్పుడాయన యెడమవైపున ఉండువారిని చూచి శపింపబడిన వారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకకు సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి. - మత్తయి 25:41

దుష్టులను దేవుని మరచు జనులందరును పాతాళమునకు దిగిపోవుదురు.

- కీర్తనలు 9:17

నీ చెయ్యి నిన్ను అభ్యంతర పరచిన యెడల దానిని నరికి వేయుము, నీవు రెండు చేతులు కలిగి నరకములోని అరని అగ్నిలోనికి పోవుటకంటె అంగవిహీనుడవై జీవములో ప్రవేశించు మేలు. - మార్కు 9:43

### విధేయత కలిగి వుండు

ఆయనయొక చిన్న బిడ్డను తన యొద్దకు పిలిచి, వారి మధ్యను నిలువబెట్టి యిట్లనెను. మీరు మార్పునొంది బిడ్డలవంటివారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డవలె తన్ను తాను తగ్గించుకొనువాడెవడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు.

- మత్తయి 18:2-4

### పాప క్షమాపణ

బాప్తిస్మమిచ్చు యోహాను అరణ్యములో ఉండి పాప క్షమాపణ నిమిత్తము మారు మనస్సు విషయమైన బాప్తిస్మము ప్రకటించుచు వచ్చెను. యోహాను చెరపట్టబడిన తరువాత యేసు కాలము సంపూర్ణమై యున్నది. దేవుని రాజ్యము సమీపించి యున్నది, మారు మనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు గలిలయకు వచ్చెను.

- మార్కు 1:4 మరియు 14,15

కాదని మీతో చెప్పుచున్నాను, మీరు మారు మనస్సు పొందని యెడల మీరందరును అలాగే నశింతురు. - లూకా 13:3

మీ కొరకు నియమించిన క్రీస్తు యేసును అయిన పంపినట్లును మీ పాపములు తుడిచి వేయబడు నిమిత్తమును మారు మనస్సు నొంది తిరుగుడి. - అపోస్తలు కార్యములు 3:20

ఈ రోజే యేసు క్రీస్తుని సొంత రక్షకుడుగా అంగీకరించు.

# మీ జీవితములను యేసుక్రీస్తుకు అప్పగింపుము

### నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము

నీవు ఆయనను నమ్ముకొనుము. ఆయన నీ కార్యము నెరవేర్చును. - కీర్తనలు 37:5.

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. - యోహాను 3:16.

అందుకువారు ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురని చెప్పి.

- అపోస్తలు కార్యములు 16:31.

### దేవుని పిల్లలగుటకు ఆయన అధికారమిచ్చును.

తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.

- యోహాను 1:12.

### యేసుక్రీస్తుని బాహ్యంగా ఒప్పుకొనుము

అదేమనగా, యేసుప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని ననీ హృదయము మందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును. ఏమనగా ఆయన యందు విశ్వాసముంచు వాడెవడును సిగ్గు పడడని లేఖనము చెప్పుచున్నది.

-రోమా 10:9b-11

ప్రార్థనలకు ప్రత్యుత్తరముగా దేవుడుదయ చేసి ఆర్థిక సహాయముతో వరల్డ్ మిషనరీ ప్రెస్‌ద్వారా అనేక భాషలలో ప్రచురించబడినది. ఇతర కరపత్రములు కూడా లభ్యమవును. జాగ్రత్తగా పంచిపెట్టేవారు మాకు ఇంగ్లీషులో వ్రాయండి. ఏ భాషలో కావాలో లేక మీ ప్రాంతమునకు ఏ భాష అవసరమో, ఎన్ని అవసరమో ప్రార్థనాపూర్వకముగా తెలియపర్చండి. ఏ విధముగా పుస్తకములను పంచిపెట్టుచున్నారో మాకు స్పష్టముగా తెలియపర్చండి

Read booklets online or by App
www.wmp-readonline.org
1425/2 Telugu SVC